


RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

గురువారం, 01 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 54

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కింది

# ప్రధాని మోదీ 2025 రివైండ్

**న్యూ ఢిల్లీ :** తదుపరి తరం సంస్కరణలతో భారత్ పురోగతిని వేగవంతం చేసిన తీరును ప్రపంచం అభినందిస్తోందని ప్రధాని మోదీ తెలిపా రు. ఈ సంస్కరణలు వివిధ రంగాలకు చెందినవని, దేశ వృద్ధి సామర్థ్యాన్ని విస్తృతం చేస్తాయని అన్నారు. భారత్ తన ఆవిష్కర ణల కారణంగా ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్?ను ప్రపంచం ఆశతో, విశ్వాసంతో చూస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు లింక్డిన్‌లో పోస్ట్ చేశారు.భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌ను ఎక్కిందని మోదీ తెలిపారు. ఈ సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ప్రాథమిక ఇంజిన్ దేశ జనాభా, యువత, ప్రజల అజేయ స్ఫూర్తి అని తాను చాలా మందికి చెబుతున్నా నన్నారు. గత 11 ఏళ్లుగా నిరంతర జాతీయ లక్ష్యంతో సంస్కరణలపై దృష్టి సారించిన సంవత్సరంగా 2025 భారత్‌కు గుర్తుండిపోతుందని చెప్పారు. సరళీకృతం చేశామని గుర్తు చేసుకున్నారు. దీర్ఘకాలిక, సమ్మిళిత వృద్ధికి పునాదులను బలోపేతం చేశామని పేర్కొన్నారు.జీఎస్టీ సంస్కరణలతో కోట్లాది కుటుంబాలకు ఉపశమం :సంస్కరణలు పౌరులు గౌరవంగా జీవించడానికి, వ్యవస్థాపకులు నమ్మకంగా కొత్త ఆవిష్కరణలు చేయడానికి, సంస్థలు స్పష్టత, నమ్మకంతో పనిచేయడానికి వీలు కల్పిస్తున్నాయని మోదీ తెలిపారు. ఈ క్రమంలో వస్తు సేవల పన్ను(జీఎస్టీ), భారతీయ బీమా



కంపెనీలలో 100 శాతం ఎఫ్‌డీఐ అనుమతి, కార్మిక చట్టాలు, వీబీ జీ రామ్ జీ వంటి కొన్ని సంస్కరణలను ఉదహరించారు. ప్రస్తుతం 5శాతం, 18శాతం జీఎస్టీ శ్లాబ్ లను అమలు చేస్తున్నామన్నారు. దీంతో కోట్లాది కుటుంబాలపై భారం తగ్గడమే కాకుండా, గిరాకీ పెరిగిందని అన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పండుగ సీజన్?లో అమ్మకాలు పెరిగాయన్నారు.“ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.12లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం వేతన జీవులకు ఊరట కల్పించింది. 1961 నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో ఆధునిక, సరళమైన ఐటీ చట్టం 2025ను తీసుకొచ్చాం. ఈ సంస్కరణలు డాక్యుమెంటేషన్‌ను సులభతరం చేస్తాయి. వివాద పరిష్కారాన్ని సులభతరం చేస్తాయి. లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తాయి. వందల ఏళ్ల క్రితం నాటి పాత చట్టాలను కూడా భర్తీ చేశాయి. 29 కార్మిక చట్టాలను నాలుగుకు కుదించాం. వాటి స్థానంలో నాలుగు ఆధునిక లేబర్ కోడ్ లను తెచ్చాం. తద్వారా చారిత్రక కార్మిక సంస్కరణలు ప్రారంభించాం. ఈ సంస్కరణలు న్యాయమైన వేతనాలు, జీతాలను సకాలంలో చెల్లించడం, ఉద్యోగుల సామాజిక భద్రత, సురక్షితమైన కార్యాలయాలపై దృష్టి సారించాయి. ఇవి శ్రామిక శక్తిలో ఎక్కువ మహిళా భాగస్వామ్యాన్ని నిర్ధరిస్తాయి. భారత్ ప్రపంచ స్థాయి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, ప్రపంచంతో ఏకీకరణ సాధించాలని అన్నారు. భారత్ విధాన రూపకల్పన, బడ్జెట్ కేటాయింపులు 2047 వికసిత్ భారత్?కు అనుగుణంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. దేశం ప్రపంచ శ్రామికశక్తికి, అంతర్జాతీయ మార్కెట్లకు ఒక కీలక కేంద్రంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వికసిత భారత్?ను ఒక జాతీయ ఆకాంక్షగా అభివర్ణించారు. నీతి ఆయోగ్?లో ప్రముఖ ఆర్థికవేత్తలు, నిపుణుల బృందంతో ప్రధాని మోదీ సంభాషించారు. ఈ క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు.


## మందుబాబులకు సీపీ సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్ :** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం తాగి రోడ్లపైకి వస్తే భారీ జరిమానాలు విధించడం తో పాటు వాహనాలను జప్తు చేస్తామని స్పష్టం చేశారు.నగర వ్యాప్తంగా ఈ రాత్రి 120 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అతివేగంగా వాహనాలు నడపడం, ప్రమాదకర డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తన, న్యూసెన్స్‌కు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని, అవి విషాదంగా మారకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.ట్రాఫిక్ ఆంక్షలు, భారీ వాహనాలపై నిషేధంన్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. కొన్ని ఫ్లైఓవర్లు మూసివేయనుండగా, భారీ వాహనాల ప్రవేశంపై ఈ రాత్రి నుంచి నిషేధం అమల్లోకి రానుంది.ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. ఈవెంట్స్ జరుగుతున్న ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ప్రత్యేకంగా విధుల్లో ఉండనున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ ఉద్యోగులకు నూతన సంవత్సర కానుక

## - రూ. 713 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల!



**హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అదిరిపోయే న్యూ ఇయర్ గిఫ్ట్ ఇచ్చింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ బిల్లుల కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కీలక నిర?యం తీసుకున్నారు. డిసెంబర్ నెలకు సంబంధించి రూ. 713 కోట్లను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ నిధులను వెంటనే మంజూరు చేసింది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఉద్యోగులకు ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది.గతంలో ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన మాట ప్రకారం.. ప్రభుత్వం ప్రతి నెలా రూ. 700 కోట్ల చొప్పున పెండింగ్ బకాయిలను తీరుస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం వరుసగా నిధులను విడుదల చేస్తోంది. జూన్ నెలలో రూ. 183 కోట్లతో మొదలుపెట్టి, ఆగస్టు నుండి ప్రతి నెలా క్రమం తప్పకుండా రూ. 700 కోట్లకు తగ్గకుండా నిధులను కేటాయిస్తూ వస్తోంది. తాజాగా విడుదల చేసిన రూ. 713 కోట్లు కూడా ఈ క్రమంలో భాగమే.ఈ నిధులతో ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో ముఖ్యమైన సమస్యలు పరిష్కారం కానున్నాయి. ముఖ్యంగా రిటైర్ అయిన వారికి వచ్చే గ్రాట్యూటీ, ఉద్యోగుల జీపీఎఫ్ అమౌంట్, సరెండర్ లీవులు, మరియు ఇతర అడ్వాన్స్‌లకు సంబంధించిన క్లెయిమ్‌లు క్లియర్ అవుతాయి. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి, ఈ ‘ప్రజా ప్రభుత్వం’ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఈ నిధులను విడుదల చేసిందని ఆర్థిక శాఖ పేర్కొంది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యంపై ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం నిధులు కేటాయించడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వెదర్ అలర్ట్ అటు వణుకు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా విసురుతోంది. గత కొన్ని రోజులుగా ఉష్ో?గ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు గజగజ వణికిపోతు న్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఉష్ో?గ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోగా, రానున్న మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ బాంబు పేల్చింది. అయితే కేవలం చలి మాత్రమే కాదు, కొన్ని చోట్ల వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం: ఎక్కడ వర్షం? ఎక్కడ పొడి వీస్తున్నాయి. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో బుధవారం, గురువారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణం పొడిగా మారుతుంది. రోజులు ఎటువంటి వర్ష సూచన లేదు, అక్కడ వాతావరణం పొడిగానే ఉంటుంది. రాబోయే రెండు రోజుల్లో కనిష్ట ఉష్ో?గ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

## ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉద్యమ సమయంలో తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, కానీ నేటికీ వాటి అమలులో జాప్యం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా ఉద్యమ కారుల కోసం ప్రత్యేకంగా ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, వారికి నెలవారీ పింఛను అందించాలని ఆమె డిమాండ్ చేశారు. వీటితో పాటు ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల నివాస స్థలం ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. అర్హులైన వారందరికీ న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆమె నొక్కి చెప్పారు.చివరిగా, ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోరాట యోధులకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు తెలంగాణ జాగృతి తరపున నిరసనలు కొనసాగిస్తామని కవిత హెచ్చరించారు. ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత, దీనిపై తక్షణమే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పనులు చేశాం



**హైదరాబాద్ :** మన ఊరు మన బడి కాంట్రాక్టర్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసానికి వచ్చిన మన ఊరు మనబడి కాంట్రాక్టర్లు తమ గోడు వెల్లబోసుకున్నారు. అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధి పనులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి వడ్డీలు కడుతున్నామని, కుటుంబాలు నడవడం కష్టంగా ఉందని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మన ఊరు మన బడి కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారన్నారు.. కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్ల బిల్లులు రిలీజ్ చేసే రేవంత్ రెడ్డికి చిన్న కాంట్రాక్టర్ల సమస్యలు కనిపించడం లేదా? కమీషన్లు రావు అని బిల్లులు ఇవ్వడం లేదా? మన ఊరు మన బడి కార్యక్రమానికి చెందిన రూ.512కోట్ల రెడీ ఫర్ పేమెంట్ ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలు బాగు చేయాలని, తద్వారా అడ్మిషన్లు పెంచి పేద, మధ్య తరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కేసీఆర్ ఆలోచిస్తే, రేవంత్ రెడ్డి ఆ లక్ష్యాన్ని నీరుగా అరుస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.బిల్లులు చెల్లించే వరకు బీఆర్ఎస్ పోరాటం. మన ఊరు మన బడి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు హరీశ్ రావు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రికి రాష్ట్రంలో విద్య పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. గురుకులాల పెట్టలేని చేతగాని సర్కారు అని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైపోతున్నారు. ఒకవైపు బ్యాంకు వడ్డీలు, మరోవైపు కార్మికుల జీతాలు, సరఫరాదారుల బాకీలు అన్ని కలిపి కాంట్రాక్టర్లపై తీవ్రమైన ఒత్తిడి పడుతోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్లను పట్టించుకోకపోవడం, చేసిన పనులకు సకాలంలో చెల్లింపులు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో నేతన్నలకు అన్యాయం



**సిరిసిల్ల :** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు.25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్ధిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశా%దీ%రు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు

## జనవరి 8న ఏపీ కేబినెట్ భేటీ కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్



**అమరావతి, డిసెంబర్ 31:** కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఏపీ కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది. కలెక్టర్
జిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉంచుతాం. కలెక్టర్
అక్టోబర్ 2025బిజనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని రాష్ట్రానికి ప్రతి పాదానాలు పంపాము.. కలెక్టర్
డిసెంబర్ 30 నాటికి మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది.కలెక్టర్
8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కూడా జరిగింది.
ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందనీ రైతులు గమనించగలరు.
రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

## దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్




**చేగుంట డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి ప్రఫుల్, బొల్లా ప్రశాంత్, చేగుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,ఉపాధ్యక్షులు మద్దూరి రాజు,రాయపోల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాపాని నరేష్,చేగుంట మండల యూత్ ఎస్ ఎం కోఆర్డినేటర్ నవీన్ నాయక్,నర్సింగ్ మండల యూత్ కాంగ్రెస్ సభ్యులు నరేష్,సాయి,రాజు,వినోద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు






**చేగుంట డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్**
చేగుంట స్థానిక శ్రీ కృష?వేణి పాఠశాలలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ సంస్కృతిక నృత్యాలతో అలరించారు. అలాగే పాఠశాల యొక్క క్యాలెండర్ను చేగుంట పట్టణ సర్పంచ్ శ్రీమతి సంద్రుగు స్రవంతి సతీష్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ ద్యావ రేణుక లింగమూర్తి, మాట్లాడుతూ,ప్లాస్టిక్ రహితంగా పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాఠశాలను పూర్తిగా ప్లాస్టిక్ రహిత పాఠశాలగా మార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పులబోయిన నాగరాజు,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు - జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన భార్య హత్య కేసులో నిందితుడికి జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ గారు జీవిత ఖైదు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ.డి. వి. శ్రీనివాస రావు తెలిపారువివరాల్లోకి వెళితే, దండు లక్ష్మి భర్త సాయిలు వారికి నలుగురు కుమార్తెలు కలరు. పెద్ద కుమార్తె నాగరాణిని వెంకటాయిపల్లి గ్రామం, తూప్రాన్ మండలానికి చెందిన ఊసంగళ్ల చంద్రంకు సుమారు 23 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. నాగరాణి%--%చంద్రం దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు కలరు.వివాహమైనప్పటి నుంచి చంద్రం తన భార్య నాగరాణితో డబ్బుల విషయమై తరచూ గొడవలు పడుతూ, శారీరకంగా మరియు మానసికంగా వేధించేవాడు. "నువ్వు చస్తే బాగుంటుంది" అంటూ దూషిస్తూ కొట్టేవాడు. ఈ విషయమై పెద్దల సమక్షంలో అనేకసార్లు పంచాయతీలు జరిగినప్పటికీ, చంద్రం తన ప్రవర్తన మార్చుకోక, ఎప్పటికైనా నాగరాణిని చంపుతానని బెదిరించేవాడు.తేదీ 27-08-2021 రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో డబ్బుల విషయంలో



మరోసారి గొడవపడి, చంపాలనే ఉద్దేశ్యంతో నాగరాణి శరీరంపై కొట్టి, గొంతు పిసికినాడు. తీవ్ర గాయాలైన నాగరాణిని చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించగా నాగరాణి మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లు స్వామి గౌడ్, శ్రీధర్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలు సేకరించారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రంగా కృష? సాక్షులను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టారు.
పూర్తి సాక్షాధారాలను పరిశీలించిన జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నీలిమ నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధించరాని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాస్క్యూటర్ శ్రీ వెంకటేష్, లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ నాగరాజు సహకరించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

# హత్య కేసు లో నిందితుడికి జీవిత ఖైదు మరియు 10000రూపాయల జరిమానా - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
పొలం వద్ద ఉన్న బోరు బావి వివాదం నేపథ్యంలో పంపరి నాగేందర్ అనే వ్యక్తి, రమేష్ గౌడ్ అనే వ్యక్తిని తన వ్యవసాయ పొలం వద్ద 08-09-2021 తేదీన గొడ్డలితో తల వెనుక భాగంలో తీవ్రంగా కొట్టడంతో, రమేష్ గౌడ్‌కు తీవ్ర గాయాలై మరణించిన సంఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎఎస్ఐ రాజు కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారులైన స్వామి మరియు శ్రీధర్ లు ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు.ప్రస్తుత దర్యాప్తు అధికారి రంగా కృష్ణ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, సమర్పించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన జిల్లా



ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నీలిమ , నిందితుడు పంపరి నాగేందర్‌కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వెంకటేష్, లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సమర్థవంతంగా సహకరించి, కేసు నిందితుడికి శిక్ష పడేందుకు కీలక పాత్ర పోషించారు.ఈ హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేందుకు అంకితభావంతో పనిచేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

# మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ గారు మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందరరేగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సవివరంగా పరిశీలించి, స్టేషన్‌లోని భద్రతా ఏర్పాట్లు, శుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలు భంగం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రాత్రి గస్తీని మరింత బలపరచడం, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని ఆదేశించారు.అలాగే సీసీ కెమెరాల పర్యవేక్షణ, డయల్%--%100 స్పందన వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి విధుల కేటాయింపులు, హాజరు రిజిస్టర్లు, కేసుల నమోదు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు.చట్ట పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని అదనపు ఎస్పీ సూచించారు.
నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో పనిచేయాలని అన్నారుఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్ఐ లింగం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో 500 ఎకరములకు పై బడి ఆయకట్టు ఉన్న 9 చెరువుల నుంచి పంటలకు సాగునీరు అందించేందుకు నిర్ణయం

**- సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల దృశ్య వనదుర్గ ప్రాజెక్టు ఆయకట్ట పరిధిలో నీళ్లు విడుదల ఉండదు**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మీనీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్, సాగునీటి శాఖ అధికారుల తో సమావేశంలో నిర్వహించడం జరిగిందిఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రబి 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో గల 500 ఎకరములకు పై బడి ఆయకట్టు ఉన్న 9 చెరువుల నుండి పంటలకు నీరు విడుదలకై చర్చించి నిర?యించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ తెలిపారు.
ఇందుకుగాను తొమ్మిది చెరువులు
పెద్ద చెరువు కొముటూరు మెదక్,
హైదర్ చెరువు నార్లాపూర్ గ్రామం నిజాంపేట్ మండల్ ,
రాయరావూ చెరువు నర్సాపూర్,
దేవతల చెరువు వెల్దుర్తి ,
హల్దీ వావ్ ప్రాజెక్టు హకీంపేట్ గ్రామం వెల్దుర్తి మండల్ ,
పెద్ద చెరువు అంబాజీపేట గ్రామం చిన్న శంకరంపేట మండలం,
మసానుపల్లి చెరువు కుసంగి, టేక్మాల్ మండల్,
పెద్ద చెరువు చిన్న చెరువు టేక్మాల్ మండల్ ,పెద్ద చెరువు తూప్రాన్ లలోనీ ఆయకట్టు పరిధిలో గల 4,200 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయబడుతుందన్నారు.
ఈ సందరరేగా నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి ఘన్ పూర్ ఆయకట్ట పరిధిలోని కుల్చారం మండలం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు లాగే ఈ సంవత్సరం కూడా ఘనపూర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ



సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల దృశ్య వనదుర్గ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోగల నాలుగు మండలలు పాపన్నపేట్, కొల్చారం, మెదక్, హవేలీ ఘనపూర్, లలో గల ఆయకట్టుకు ఈ రబి 2025- 2026 కు గాను నీటి విడుదల చేయలేకపోతున్నామని తెలిపారు.
సింగూరు ప్రాజెక్టు మరమ్మతులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి, భవిష్యత్తులో సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నందున ఘనపూర్ ప్రాజెక్టు



ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్లు కోరారు.
ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆయకట్టు రైతులు గమనించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# ఈవ్ టీజింగ్‌పై 2 ఎఫ్ఐఆర్‌లు, 7 ఈ పెట్టి కేసులు నమోదు

**డిసెంబర్‌లో 64 మందికి కౌన్సెలింగ్, 38 అవగాహన కార్యక్రమాలు**

**మహిళల భద్రతకు షీ టీమ్స్ తో కట్టుదిట్టమైన చర్యలు**

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లాలో మహిళలు, బాలికల భద్రతకు షీ%--%టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. డిసెంబర్ నెలలో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిపై 02 ఎఫ్ఐఆర్‌లు, 07 ఈ పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.
రెడ్ హ్యాండ్‌గా తూప్రాన్ సబ్‌డివిజన్‌లో 16 మంది, మెదక్ సబ్‌డివిజన్‌లో 48 మంది మొత్తం 64 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, బస్ స్టాప్‌లు, రద్దీ ప్రాంతాల్లో 38 అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎవరైనా మహిళలను లేదా బాలికలను వేధించినా, అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్100 లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.
18 సంవత్సరాలు నిండకముందే బాలికల వివాహాలు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మెదక్ జిల్లాలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రారంభించామని, మనుషుల అక్రమ రవాణా లేదా ఆర్గనైజ్డ్ నేరాలపై సమాచారం అందించాలని తెలిపారు.
ఈ షీ టీమ్స్ తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో షీ%--%టీమ్ సిబ్బంది
ఎఎస్ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్, స్వరూప, గంగామణి, హెచ్‌జీలు విజయ రాణి, సురేష్ కుమార్ తమ తమ డివిజన్లలో విధులు నిర్వహిస్తున్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.**



**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**మెదక్ జిల్లా ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి. ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ నూతన 2026 సంవత్సరంలో నూతన ఉత్సహంతో నూతన పనులను ప్రారంభించి ఆనందంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు

# పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**చేగుంట డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ యందు పౌర హక్కుల దినం సందర్భంగా చేగుంట తాసిల్దార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దిన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అధికారులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతినెల 30వ తేదీన మండలంలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీలకు జరిగే అన్యాయాల గురించి అవగాహన కల్పించడం జరిగినది.గ్రామంలో ఎక్కడైనా రెండు గ్లాసుల విధానం మరియు గుడిలోకి ఎస్సీ, ఎస్టీలను ప్రవేశం నిరాకరించినట్లు అయితే, బాణమతి పేరుతో వ్యక్తులను చంపడం లాంటివి కులం పేరుతో దూషించినట్లయితే అన్ని వార నిరోధక చట్టం 1955 ప్రకారం 6 నెలలు తగ్గకుండా గరిష్టంగా ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుంది. ఇలా చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు నమోదు చేసి డిఎస్ పి అధికారితో విచారణ చేయబడుతుంది. ఎస్సీ ఎస్టీల కోసం ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్లు సౌకర్యం ఉంటుంది ఐదవ తరగతి నుండి 8 వ తరగతి వరకు బాలురకు వెయ్యి రూపాయలు, బాలికలకు 1500 రూపాయలు, అలాగే తొమ్మిది పది చదివే బాలురకు 3500 బాలికలకు 3500 ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఎస్సీ ఎస్టీలకు అన్ని విధాల సహకారం ప్రభుత్వపరంగా ఉంటుంది.కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శివప్రసాద్, ఎస్సై బిఖ్యా నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, ఆర్ ఐ లు జయభారత్ రెడ్డి, సుజాత, పంచాయతీ ఈవో వెంకటేష్,సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, వార్డ్ మెంబర్లు వంశీ, సాయిబాబా, ఎల్లేష్, లింగం లింగం మహేష్, మహేష్, ఎస్సీ కాలనీ ప్రజలు పలు అధికారులు పాల్గొనడం జరిగినది.

## "న్యూ ఇయర్ రోజున ఆ రంగు దుస్తుల్లో, ఈ దేవాలయాన్ని దర్శిస్తే – ఏడాదంతా శుభం!"




మరికొన్ని గంటల్లో కొత్త సంవత్సరం రానుంది. నూతన సంవత్సరం అంటే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ఫుల్లుగా? ఎంజాయ్? చేస్తుంటారు. డిసెంబర్? 31 అర్ధరాత్రి కేక్? కట్? చేసి సంబురాలు చేసుకుంటారు. ఇక జనవరి 1వ తేదీన శుభ్రంగా తలస్నానం చేసి కొత్త దుస్తులు ధరించి తమ ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు. అయితే 2026 ఆంగ్ల నూతన సంవత్సరం మొత్తం కలిసి రావాలంటే జనవరి 1న ఏ కలర్? దుస్తులు ధరించాలో ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్? కుమార్? సూచిస్తున్నారు. కేవలం దుస్తుల విషయంలోనే కాకుండా దర్శించాల్సిన దేవాలయాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.
ఈ కలర్? మంచిది: 2026వ సంవత్సరం జనవరి 1వ తేదీ గురువారం వచ్చిందని.. ఆ వారానికి అధిపతి గురువు అని మాచిరాజు చెబుతున్నారు. కాబట్టి నవగ్రహాల్లో గురు బలాన్ని పెంచుకుని గ్రహదోషాల నుంచి విముక్తి పొందడానికి.. కొత్త సంవత్సరం మొదటి రోజున నీటిలో కొద్దిగా పసుపు, పసుపు రంగు కలిగిన పూలు వేసి స్నానం చేస్తే గురు బలం లభిస్తుందని చెబుతున్నారు. స్నానం చేసిన తర్వాత ద్వాదశ రాశుల వారు, 27 నక్షత్రాల వారు గురువుకు ఇష్టమైన పసుపు రంగు వస్త్రాలు ధరించాలని సూచిస్తున్నారు.
జనవరి 1న దర్శించాల్సిన ఆలయాలు ఇవే: జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గ్రహాలకు కూడా అధిష్ఠాన దేవతలు ఉంటారట. ఆ లెక్కన గురుగ్రహానికి అధిపతి శివుడు కాబట్టి.. జనవరి ఒకటవ తేదీ గురువారం రోజున శివాలయాన్ని దర్శించుకోవాలని చెబుతున్నారు. కేవలం దర్శనం మాత్రమే కాకుండా రుద్రాభిషేకం చేయించుకున్నా మంచిదని సూచిస్తున్నారు. అది వీలుకాని వారు పసుపు నీటితో అభిషేకం చేసినా మంచి జరుగుతుందని అంటున్నారు. ఇలా చేయడం వల్ల సంవత్సరం మొత్తం ఆర్థికంగా అదృష్టం వరిస్తుందని, గృహదోషాలు తొలగిపోతాయని అంటున్నారు. అలాగే శివాలయానికి వెళ్లినా.. ఇంట్లో అయినా "శ్రీ శివాయ మహాదేవాయ ఐశ్వర్యేశ్వరాయ" అనే మంత్రం చదువుకున్నా మంచిదంటున్నారు. ఇక శివాలయానికి వెళ్లలేని వారు గురు స్వరూపమైన దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు, రాఘవేంద్ర స్వామి లను దర్శించుకున్న గురుబలం సంవత్సరం మొత్తం లభిస్తుందని అంటున్నారు.
సంఖ్యా శాస్త్ర ప్రకారం కూడా: జ్యోతిష్య ప్రకారమే కాకుండా సంఖ్యా శాస్త్రం ఆధారంగా కూడా జనవరి 1వ తేదీన ఆయా రంగు దుస్తులు ధరించవచ్చని సూచిస్తున్నారు. జనవరి 1, 2026 అంటే 1o1o2o0o2o6=12, 1o2=3. దీనిని డెస్టినీ నెంబర్? అంటారట. అంటే జ్యోతిష్య శాస్త్రంలో లగ్నానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. సంఖ్యా శాస్త్రంలో ఆత్మ సంఖ్య(డెస్టినీ నెంబర్?)కు అంతే ప్రాధాన్యం ఉందంటున్నారు. ఈ లెక్క ప్రకారం జనవరి 1, 2026వ తేదీని కలిపినప్పుడు మొత్తం సంఖ్య మూడు వచ్చింది కాబట్టి.. 3 అనేది గురుగ్రహానికి సంబంధించినది అని.. బృహస్పతికి పసుపు అంటే ఇష్టం కాబట్టి న్యూ ఇయర్? రోజు పసుపు రంగు దుస్తులు ధరిస్తే మంచి జరుగుతుందని చెబుతున్నారు. అంటే ఈ లెక్కన ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజు జ్యోతిష్యం ప్రకారం, సంఖ్యా శాస్త్రం ప్రకారం పసుపు రంగే వచ్చింది కాబట్టి.. ఈ కలర్? వస్త్రాలు ధరి
జనవరి 1న దర్శించాల్సిన ఆలయాలు ఇవే: జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గ్రహాలకు కూడా అధిష్ఠాన దేవతలు ఉంటారట. ఆ లెక్కన గురుగ్రహానికి అధిపతి శివుడు కాబట్టి.. జనవరి ఒకటవ తేదీ గురువారం రోజున శివాలయాన్ని దర్శించుకోవాలని చెబుతున్నారు. కేవలం దర్శనం మాత్రమే కాకుండా రుద్రాభిషేకం చేయించుకున్నా మంచిదని సూచిస్తున్నారు. అది వీలుకాని వారు పసుపు నీటితో అభిషేకం చేసినా మంచి జరుగుతుందని అంటున్నారు. ఇలా చేయడం వల్ల సంవత్సరం మొత్తం ఆర్థికంగా అదృష్టం వరిస్తుందని, గృహదోషాలు తొలగిపోతాయని అంటున్నారు. అలాగే శివాలయానికి వెళ్లినా.. ఇంట్లో అయినా "శ్రీ శివాయ మహాదేవాయ ఐశ్వర్యేశ్వరాయ" అనే మంత్రం చదువుకున్నా మంచిదంటున్నారు. ఇక శివాలయానికి వెళ్లలేని వారు గురు స్వరూపమైన దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు, రాఘవేంద్ర స్వామి లను దర్శించుకున్న గురుబలం సంవత్సరం మొత్తం లభిస్తుందని అంటున్నారు.

# గీతంలో రక్తదాన శిబిరం

**- ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహణ**

**- 140 మంది రక్తదానం**






**పటాన్చెరు డిసెంబర్ 31 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం (31-12-2025న) రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ అధ్యాపక, విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి, గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 140 మంది విద్యార్థి స్వఛ్ఛంద సేవకులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, రక్తదానం చేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను ప్రదానం చేయడంతో పాటు రిఫ్రెష్ మెంట్లను కూడా అందజేసింది. ఇటువంటి నిస్వార్థ చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజ హితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వాహకులు విద్యార్థుల దాతృత్వాన్ని ప్రశంసించారు. రక్తదానం నిజంగా ప్రాణదానం వంటిదని, ఇది వ్యక్తులను, సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైన చర్యగా వారు అభివరి?ంచారు.

# పటాన్చెరు కేంద్రంగానే పటాన్చెరు సర్కిల్ కార్యకలాపాలు

**- జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



దశాబ్దాల చరిత్రతో పాటు నియోజకవర్గ కేంద్రంగా కలిగిన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని.. లేనిపక్షంలో ప్రజలతోపాటు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు నెలకొంటాయని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాదులోని బల్దియా ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. బల్దియా పునర్విభజన ప్రక్రియలో భాగంగా పటాన్చెరు కేంద్రంగా ఏర్పాటుచేసిన బల్దియా సర్కిల్ కార్యాలయాన్ని ఇటీవల పరిపాలన సౌలభ్యం పేరుతో తెల్లాపూర్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం లోకి మార్చారని కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు మొత్తం పటాన్చెరు కేంద్రంగా సేవలు అందిస్తున్నాయని.. సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్ కి మార్చడం ద్వారా పరిపాలనాపరంగా ఇబ్బందులతో పాటు పటాన్చెరు, జేపీ కాలనీ, ముత్తంగి డివిజన్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.పరిపాలన పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ఆధునిక వసతులతో.. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా గతంలోనే పటాన్చెరు పట్టణంలో సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. నూతన సర్కిల్ ఏర్పడే వరకు సైతం పటాన్చెరు కేంద్రంగానే పాత సర్కిల్ కార్యకలాపాలు కొనసాగాయని తెలిపారు తక్షణమే పటాన్చెరు కేంద్రంగా సర్కిల్ కార్యకలాపాలు నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని కమిషనర్ కర?న్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్.. ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడమే తమ లక్ష్యమని.. అతి త్వరలో పటాన్చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు.

## డ్రైవర్లకు 'ఫేస్ వాష్ అండ్ గో' విధానం తెలంగాణలోనూ చేస్తే బాగు



**నంద్యాల జిల్లా :** ఏపీలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సమీపంలో ఈ నెల 26న డ్రైవరు నిద్రమత్తులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణఖేడ్‌వాసితో సహా హైదరాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందారు. చాగలమర్రి టోల్‌ప్లాజా వద్ద ఏపీ పోలీసులు ముఖం కడుక్కుని వెళ్లాలని సూచించినా వినకుండా వెళ్లారు. దీంతో ప్రమాదానికి గురైనట్లు అధికారులు భావిస్తున్నారు.

ముఖం కడుక్కోండి, సురక్షితంగా వెళ్లండి : జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపై ఇటీవల కాలంలో అర్ధరాత్రి ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా ఉదయం పూట నిద్రమత్తుతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తోన్న 'ఫేస్ వాష్ అండ్ గో' (ముఖం కడుక్కోండి.. సురక్షితంగా వెళ్లండి) అక్కడ సత్ఫలితాలను ఇస్తోంది. దీని అమలుతో నిద్రమత్తులో జరుగుతున్న ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టడం శుభ పరిణామం.

కట్టడికి అవకాశం..

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల మీదుగా వెళ్తోన్న నేషనల్? హైవేలపై అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజాము 5 గంటల మధ్య ప్రమాదాలు జరుగుతున్నాయి. 'ఫేస్ వాష్ అండ్ గో' విధానాన్ని మన దగ్గరా అమలు చేస్తే అర్ధరాత్రి ప్రమాదాలను సమర్థవంతంగా కట్టడి చేసే అవకాశం ఉంది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో హైదరాబాద్ – ముంబయి (ఎన్‌హెచ్–65), అకోలా – నాందేడ్ (ఎన్‌హెచ్–161), శ్రీనగర్ – కన్యాకుమారి (ఎన్‌హెచ్–44), రాజీవ్ రహదారి, బీదర్ – నారాయణఖేడ్ (161బీ), అంతర్రాష్ట్ర రహదారి జహీరాబాద్ – బీదర్, వికారాబాద్ జిల్లాలో హైదరాబాద్ – బీజాపూర్, తాండూరు – చించోళి (ఎన్‌హెచ్–167) జాతీయ రహదారులు ఉన్నాయి.

వీటికి చెక్ పెట్టొచ్చు..

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల మీదుగా సాగే జాతీయ రహదారులు దేశంలోని అత్యంత రద్దీ మార్గాల్లో ప్రధానమైనవి. హైవేలపై జరిగే ప్రమాదాల్లో అధిక శాతం డ్రైవర్లు నిద్రలోకి జారుకోవడం వల్లే సంభవిస్తున్నాయి.

పోలీసులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పకడ్బందీగా గస్తీ నిర్వహిస్తున్నారు. 'ఫేస్ వాష్ అండ్ గో' వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తే డ్రైవర్లతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. డ్రైవర్ల క్షేమాన్ని కోరుతూ చేసే ఇలాంటి పనులతో పోలీసుల పట్ల ప్రజల్లో గౌరవాన్ని మరింత పెంచుతాయి.

ఏం చేస్తారో తెలుసా : రాత్రి 2 నుంచి 5 గంటల మధ్య హైవేలపై ప్రయాణించే వాహనాలను పోలీసులు నిలిపివేస్తారు. వారిని వాహనం దిగి చల్లటి నీటితో ముఖం కడుక్కోమని వారి భద్రత కోసమే సూచిస్తారు. పోలీసులే స్వయంగా వారికి తాగునీరు, అవసరమైతే టీ సైతం అందిస్తారు. నిద్రమత్తు వదిలేలా వారితో కొంత సేపు మాట్లాడుతారు. ఎటు వెళ్తున్నారంటూ మాట్లాడుతారు కూడా. ఈ చిన్న ప్రక్రియ డ్రైవర్లను వెంటనే అప్రమత్తం చేసి పెను ప్రమాదాలను తప్పిస్తోంది. దీని వల్ల పోలీసులు మనుషుల విలువైన ప్రాణాలను కాపాడినా వారూ అవుతారు.అసలు ఎక్కడ చేయాలో తెలుసా? : సుదీర్ఘ ప్రయాణాల్లో డ్రైవర్లు వారికి తెలియకుండానే నిద్రలోకి జారుకుంటారు. ఏపీలో పాటిస్తున్న విధానంతో భారీ స్థాయిలో మార్పు వచ్చింది. అత్యంత రద్దీ హైవేలు ఎన్‌హెచ్–65, 44లపై టోల్‌ప్లాజాలు, అంతర్రాష్ట్ర సరిహద్దులు, లేబై (వాహనాలు నిలిపే ప్రాంతాలు) వద్ద ఇలాంటి చర్యలు తీసుకుంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది."అర్ధరాత్రి రోడ్డు ప్రమాదాల నివారణకు ఆంధ్రప్రదేశ్?లో ముఖం కడుక్కొని సురక్షితంగా గమ్యాన్ని చేరడం అనుసరించాల్సిన తగిన విధానం. జిల్లాలోని హైవేలపై టోల్‌ప్లాజా నిర్వాహకుల సహకారంతో త్వరలోనే ఇక్కడా అమలుకు కార్యచరణ రూపొందిస్తాం. ప్రాణాలను పోకుండా కాపాడటమూ మా బాధ్యతే" – పరితోశ్ పంకజ్, సంగారెడ్డి జిల్లా ఎస్పీ

## పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు – రహదారి భద్రత నియమాలను పాటించని వాహనదారులు




ప్రయాణమంటే గమ్యాన్ని చేరటం కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అది గండంగా మారుతోంది. ఒకవైపు అస్తవ్యస్తమైన రోడ్లు, మరోవైపు నిర్లక్ష్యం 'మత్తు'లో తూలుతున్న వాహనదారులు జిల్లాను ప్రమాదాల అంచున నిలబెడుతున్నారు. అధికారులు ఎన్ని తనిఖీలు చేపట్టినా జరిమానాలు విధిస్తున్నా గంజాయి, మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు పెరగటం ఆందోళన కలిగిస్తోంది. పెరిగిన జరిమానాలు కేవలం ప్రభుత్వ ఆదాయానికే పరిమితమవుతున్నాయా లేదా వాహనదారుల్లో పరివర్తన తీసుకొస్తున్నాయా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇటీవల ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించిన 'వార్షిక నేర నివేదిక–2025' గణాంకాల ప్రకారం.ఆ దిశగా అడుగులు వేయకపోవటంతో రోడ్డు ప్రమాదాలు : 2024 సంవత్సరంతో పోల్చితే (512) 2025 ఏడాదిలో మొత్తం ప్రమాదాల సంఖ్య (538) 5.08 % పెరిగాయి. మరణాల సంఖ్య (2024లో 250, 2025లో 238) 4.08 % తగ్గింది. ప్రాణాంతక ప్రమాదాల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ గాయాలు కాని ప్రమాదాలు 44 % పెరగటం గమనార్హం. ప్రమాదాలకు కేవలం వాహనదారులే కారణం కాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రోడ్ల దుస్థితి సైతం ప్రధాన కారకంగా మారుతోంది. వాహనాల రద్దీ దృష్ట్యా కొన్ని రహదారులను విస్తరించాల్సి ఉంది. అక్కడక్కడ శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నా అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవటంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.రహదారి భద్రత నియమాలను పాటించని వాహనదారులు : జిల్లాలో తరచూ సంభవిస్తున్న ప్రమాదాలు రహదారి భద్రతను ప్రశ్నార్థకంలో పడేస్తున్నాయి. మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం, శిరస్త్రాణం ధరించకపోవటం, ట్రాఫిక్ నియమాలు పట్టించుకోకపోవటం, అతివేగం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులు గత ఏడాదితో పోల్చితే ఈసారి భారీగా పెరిగాయి. 2024 సంవత్సరంలో 12,701 కేసులు నమోదయ్యాయి. క్షాగా 2025లో 15,347కు చేరాయి. వీటితో పాటు రహదారి భద్రత నియమాలను పాటించని వాహనదారులకు జరిమానాలు విధించిన కేసులు 4,22,019 నమోదవటం గమనార్హం.ప్రభుత్వ లక్ష్య సాధనలో రహదారి భద్రత కీలకం : తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో రహదారి భద్రత కీలకం కానుంది. రోడ్డు ప్రమాదంలో మరణాల్ని సున్నాకు తగ్గించాలన్న ప్రధాన లక్ష్యాన్ని రవాణాశాఖ కలిగి ఉంది. అందుకోసం 'విజన్–2047' ప్రణాళిక రూపొందించింది. వాహనదారులు, పరిశ్రమలు, లాజిస్టిక్ రంగాల అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రంలో సురక్షితంగా, స్మార్ట్‌గా ప్రయాణాలు చేయవచ్చు.రోడ్లపై నిత్యం నియమ నిబంధనలు పాటించకుండా కొందరు, అనుకోకుండా ప్రమాదాలు జరిగి మరికొందరు చనిపోతున్నారు. ఈ రోడ్ యాక్సిడెంట్?లు బాధితుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగుల్చుతున్నాయి. అంతేకాదు వారికి సామాజిక, ఆర్థిక నష్టాన్నికలిగిస్తున్నాయి. తెలంగాణలో ప్రతీ ఏటా సగటున 22,000 నుంచి 23,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో 7,500 నుంచి 7,800 మంది మరణిస్తున్నారు. 4,40,000 పైగా గాయపడుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులను ప్రోత్సహించే ఉద్దేశంతో సేవ పథకాలను ప్రకటించింది. మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు







**మెదక్ డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేసిన అధికారులను ఈ పథకాల ద్వారా గౌరవించడం జరుగుతోంది. ఈ పథకాలలో భాగంగా మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సేవ పథకాలను ప్రకటించడం గర్వకారణంగా ఉందని అన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ కి ఆయన అందించిన సేవలకు గాను ఉత్తమ సేవ పథకం, అలాగే ఎస్సై విఠల్ కి సేవ పథకం, మెదక్ టౌన్ ఎఎస్సై రుక్సానా బేగం కి సేవ పథకం ప్రకటించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎంపికైన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మాతృమూర్తి జ్ఞాపకార్థం రోగులకు అల్పాహారం పంపిణీ

**తల్లిదండ్రులను కళ్లలో పెట్టుకుని చూసుకోవాలి: బిజెపి జిల్లా నాయకులు బైండ్ల కుమార్**





**పటాన్‌చెరు, డిసెంబర్ 31: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు, టెలికాం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ తన మాతృమూర్తి దివంగత బైండ్ల గౌరమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని సామాజిక సేవలో నిమగ్నమయ్యారు. బుధవారం ఉదయం పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు స్వయంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బైండ్ల కుమార్ భావోద్వేగానికి లోనవుతూ మాట్లాడారు. లోకంలో కన్పించే దైవాలైన తల్లిదండ్రులు బ్రతికున్నప్పుడే వారిని గౌరవించి, ప్రేమగా చూసుకోవాలని కోరారు. సేవే మార్గం: ఎందరో మహనీయుల జయంతి, వర్ధంతులకు దానధర్మాలు చేస్తూనే, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోకూడదని హితవు పలికారు.

వృద్ధాశ్రమాలకు చెక్ పెట్టాలి: తల్లిదండ్రులు వయసు మళ్లిన తర్వాత వారిని భారంగా భావించి వృద్ధాశ్రమాల పాలు చేయడం సరికాదని, వారి సేవలోనే ధన్యత ఉందని పేర్కొన్నారు. జ్ఞాపకార్థం: తన తల్లి చనిపోయి రెండేళ్లు కావస్తున్నా, ఆమె స్మృతిలో పేదలకు సహాయం చేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో న్యాయవాదులు అంగడి బాలరాజు, ఎం. రామ్మోహన్, బి. సుధాకర్, బి. శివశంకర్, ఎస్. బస్వరాజ్, వి. వీరేశం, బి. వంశీ, నాని, చరణ్, శ్రీరామ్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# అందరితో చర్చిస్తాం –సిఎం

**సిపిఆర్వో మల్సూర్**

**- జర్నలిస్టుల జాతరకు తప్పకుండా సహకరిస్తాం**

**- జర్నలిస్టు సంఘాల జేఏసీకి హామీ**



**హైదరాబాద్,డిసెంబర్,31, మెదక్ టుడే న్యూస్:** తెలంగాణలోని అన్ని జర్నలిస్టుల సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతనే అక్రెడిటేషన్, తదితర వ్యవహారాలపై ముందుకు వెళ్ళాలని భావిస్తునట్లు ముఖ్యమంత్రి ఛీఫ్ పిఆర్వో మల్సూర్ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో బుధవారం తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) సభ్యులతో ముఖ్యమంత్రి ఛీఫ్ పిఆర్వో మల్సూర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సంఘాల జేఏసీ మార్చిలో తలపెట్టిన 'జర్నలిస్టుల జాతర'కు తప్పకుండా సహకరిస్తాని అన్నారు. తమకు అనేక కోణాలలో వివిధ సమస్యలు దృష్టికి వచ్చాయని, ప్రతి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నేతలు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, బిఎల్ఎన్ చారి, కో–కన్వీనర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, రాగుల శ్రవణ్, కో–ఆర్డినేటర్లు మల్లిఖార్జున్, షేక్ అహ్మద్ పాషా పాల్గొన్నారు.

## కూచంపల్లి మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా ఈర్ల లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా ఈర్ల రాములు ఎన్నికయ్యారు

**మెదక్.. హవేలు ఘనపూర్ మండలం డిసెంబర్ 31 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

హవెలి ఘనపూర్ మండలం కూచంపల్లి గ్రామ మున్నూరు కాపు నూతన కార్యవర్గం2026వ సంవత్సరంకు ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా ఈర్ల లక్ష్మి నారాయణ అధ్యక్షులుగా ఈర్ల రాములు ఉపాధ్యక్షులుగా ఇర్ల నారాయణ ప్రధాన కార్యదర్శిగా ఇర్ల కిషన్ కోశాధికారిగా ఈర్ల శ్రీనివాస్ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో 2026 సంవత్సరం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు సంఘం వారు తెలిపారు మున్నూరు కాపు సంఘం సభ్యులు నూతన కార్యవర్గం వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు





printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..